
తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 113
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 09-11-2023




## జయభేరి అక్షర తూటా



బి ఆర్ ఎస్ పార్టీ మన కండ్ల ముందలనే పుట్టిందట..

ఉద్యమంలో పుట్టింది టిఆర్ఎస్ పార్టీ కదా..!?

అన్నింటి గురించి మాట్లాడుతున్నాడు సారు
కానీ విద్య ఉపాధి గురించే మాట్లాడుతలేడు..

ఎప్పుడు మాట్లాడిన తెలంగాణ కోసం
పులి నోట్లో తలకాయను పెట్టినా అంటడు...

కానీ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని
ప్రజలందరికీ తెలిసిన తెలంగాణ
తెచ్చింది నేనే అంటున్నడు కేసీఆర్.

ఇది ఎట్ల నమ్మాలంటున్నారు సార్!? జనాలు..

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



3 లో

# 30 నాడు కారుకు ఓటు గుద్దుర్రి..
## తరువాత సన్న బియ్యం పట్టుర్రి

ఆనాడు మంచి నీళ్ళ కోసం ఎన్ని ఇబ్బందులు పడ్డారో కానీ ఇవాళ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటింటికి నీళ్లు ఇస్తున్నారు. అప్పట్లో నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనేవాళ్ళు... కానీ ఇప్పుడు నేను పోత బిడ్డ సర్కార్ దవాఖానకు అంటున్నారు. మీ బస్తి లోనే మీ సుస్థిని బస్తి దవాఖానలో నయం చేసినం. ఉప్పల్ నియోజకవర్గంలో 100 పడకల హాస్పిటల్ మంజూరు చేశాం. మునపటి లాగా వైద్య రంగం ఉందా... పిల్లలు పుడితే ఇంటి దగ్గర దించే వరకు కూడా మనదే బాధ్యత. కేసీఆర్ కిట్ ఇచ్చారు మన కేసీఆర్. ఆడబిడ్డకు అండగా మన కేసీఆర్ నిలిచారు. ఆడబిడ్డకు మేనమామ లాగా కల్యాణ లక్ష్మీ తెచ్చారు. మొదట 50 వేలు ఇచ్చారు... తరువాత75 వేలు ఇప్పుడు1,00,116 ఇస్తున్నారు. కడుపులో బిడ్డ పడ్డప్పుడు నుండి బిడ్డ పెళ్లి అయ్యే వరకు మన ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. పిల్లల చదువు కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. పిల్లల విదేశీ విద్య కోసం "విదేశీ విద్య" పథకం పెట్టారు. కేసీఆర్ వచ్చాక హైదరాబాద్ లో ఒక్క పేకాట క్లబ్ లేదు అన్ని క్లోజ్ చేశారు. కేసీఅర్ చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించారు. మొదట పెన్షన్ 1000 రూపాయలు ఉండే తరువాత రెండు వేలు చేశారు. ఇప్పుడు 5 వేలు చేస్తాం అంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం పెట్టిన మహిళల పేరుతోనే పెట్టారు. గృహ లక్ష్మీ, కల్యాణ లక్ష్మీ, ఇప్పుడు సౌభాగ్య లక్ష్మీ పెట్టారు. ఈ సారి కారు ఓటు వేసి గెలిపించండి ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ షాప్ లలో సన్న బియ్యం ఇస్తాం అని మన ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పాడు.



## నేడు జంగన్న నామినేషన్

3 లో



# లష్కర్ కా షేర్ ఖాన్ మన పజ్జన్న

2 లో

అందరూ ఆయనను పజ్జన్న ని ప్యార్ సే పిలుస్తారు.. గదంతే మేము గిట్లనే పిలుస్తాం అని ఆయనను అభిమానించే జనాలు చెప్పే మాట ఇది.. 2014లో సికింద్రాబాద్ శాసనసభ నియోజకవర్గం కు ఎమ్మెల్యేగా ఎన్నికైన పద్మారావు గౌడ్, 2014 నుండి 2018 వరకుతెలంగాణ రాష్ట్ర తొలి ఎక్సైజ్, క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిగా పనిచేసిన పద్మారావు డిప్యూటీ స్పీకర్గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. అంటే సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆయనకు తిరుగులేని నేతగా ప్రజలు ఆయనను తమ గుండెల్లో పెట్టుకొని మరీ పజ్జన్న అని పిలుస్తూ ప్రేమగా అధికారాన్ని కట్టబెడుతున్నారు..

## బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించిన రాష్ట్రపతి



జయభేరి, ఉత్తరాఖండ్, నవంబర్ 8:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉత్తరాఖండ్ రాష్ట్రం చమోలీ జిల్లాలోని బద్రినాథ్ ఆలయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం సందర్శించారు. ప్రత్యేక హెలికాఫ్టర్లో అక్కడికి చేరుకున్న రాష్ట్రపతికి ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మిత్ సింగ్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, బద్రినాథ్‌కేదార్నాథ్ ఆలయ కమిటీ చైర్మన్ అజేంద్ర అజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో రాష్ట్రపతి 25 నిమిషాల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అజయ్.. రాష్ట్రపతికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఇక సీఎం ధామీ ఆలయ ప్రతిరూపాన్ని బహూకరించారు. ఆలయ సందర్శన అనంతరం రాష్ట్రపతి శ్రీనగర్ బయలుదేరి వెళ్లారు. అక్కడ హెచ్ఎన్బీ గర్వాల్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించనున్నారు.



## జిల్లాలో 41 నామినేషన్లు దాఖలు

2 లో

## మరి దీంతో ఆమె శాంతిస్తారా?

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 8 :

బీజేపీ మహిళా నేత విజయశాంతి కమలం పార్టీలో కొనసాగాలా లేకుంటే కండువా మార్చేయాలా..? అని ఆలోచిస్తున్నారా? ఎన్నికల ముందు రాములమ్మ కీలక నిర్ణయం తీసుకోనున్నారా ... అంటే ఔననే సమాధానం వస్తోంది... బీజేపీ తీరుతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారంట... దానికి తగ్గట్లే బీజేపీ తీరుని వ్యతిరేకిస్తున్నట్లు ఆమె ట్వీట్లు చేస్తుండటం ఆ ప్రచారానికి మరింత బలం చేకూరుస్తోంది... ఆ క్రమంలో రాములమ్మకు హైకమాండ్ ప్రకటించిన బీజేపీ స్టార్ క్యాంపెయినర్స్ జాబీతాలో చోటు.. దాంతో ఆమె పార్టీ ఖాయమన్న ప్రచారంతో రాష్ట్ర నాయకత్వం కంటితుడుపు చర్యకు ఉపక్రమించింది.. మరి దీంతో ఆమె శాంతిస్తారా?

మిగతా 2 లో





## కాంగ్రెస్లో చేరిన తీన్మార్ మల్లన్న

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేల కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గెలుపే లక్ష్యంగా పార్టీలు వ్యూహాలకు పదును పెడుతుంటే.. నేతలు కూడా తమకు కలిసొచ్చే పార్టీలోకి జంప్ చేస్తున్నారు. తాజాగా.. బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం పై ఎప్పటికప్పుడు దుమ్మెత్తి పోసిన చింత పండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న బుధవారం ఉదయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ తెలంగాణ ఇంఛార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, టీపీసీసీ కార్య నిర్వహక అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హస్తం గూటికి లోకి చేరారు. గత కొంత కాలంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ప్రచారం

మిగతా 2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## స్టార్ క్యాంపెయినర్ లిస్ట్ లో రాములమ్మ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ విజయశాంతికి తన సొంత పార్టీ బీజేపీలో అవమానాలు ఎదురవుతున్నాయనే కామెంట్లు వినిపిస్తున్నాయి ... తెలంగాణ కోసం సొంత పార్టీ మరీ పెట్టుకుని పోరాడిన మహిళా నాయకురాలిగా.. తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న రాములమ్మ ఇప్పుడు రాజకీయ అవకాశాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందనే చెప్పుకోవాలి... దీంతో ఆమె వరుసగా అవమానాలకు గురవుతున్నారని ఆమె అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు .... ఈ క్రమంలో బీజేపీ నుంచి మరోసారి ఆమెకు అవమానం జరిగింది... ఢిల్లీ పెద్దలు ప్రకటించిన బీజేపీ స్టార్ క్యాంపెయినర్ లిస్టులో విజయశాంతి పేరు కనిపించలేదు .. దాంతో ఆమె పార్టీ మార్పుపై డెసిషన్ తీసుకుంటారన్న ప్రచారంతో .. రాష్ట్ర బీజేపీ నేతలు కవర్ చేసుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు .. కంటితుడుపు చర్యకు ఉపక్రమించారు!

విజయశాంతి రాజకీయాల్లోకి వచ్చి 25 ఏళ్లు అవుతోంది .. బీజేపీలో చేరి మూడేళ్లు కావొస్తోంది ... అయితే.. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఒకే ఒక్కసారి మాత్రమే ఎంపీగా సేవలందించే అవకాశం ఆమెకు దక్కింది.. అది కూడా టీఆర్ఎస్ చలవే.. అప్పట్లో కారు గుర్తుతో ఆమె మెదక్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు .. ఇక ఆ తర్వాత 2014లో మెదక్ నుంచి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు... మరి ఈసారైనా బీజేపీ నుంచి అవకాశం దక్కుతుందా అనుకుంటే.. అది కూడా ఎండమావిలాగే కనిపిస్తోందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

బీజేపీ పెద్దలు తెలంగాణ ఎన్నికలకోసం ఇప్పటికే మూడు జాబితాలు ప్రకటించగా.. ఎందులోనూ ఆమె పేరు కనిపించలేదు .... ఇక జనసేనతో పొత్తుతో ఆ పార్టీ నేతలకూ 8 స్థానాలు కేటాయించారు .ఇక కాషాయ పార్టీ ప్రకటించాల్సినవి 23 స్థానాల అభ్యర్థులనే.. మిగిలిన ఆస్థానాల్లో అయినా ఆమె పేరు ఉంటుందా ఉండదా అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.ఇలాంటి తరుణంలో బీజేపీ తెలంగాణ ఎన్నికల కోసం స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో ఊహించని విధంగా ఆమె పేరు మాయమైంది.

తెలంగాణ ఎన్నికల్లో స్టార్ క్యాంపెనిర్ల జాబితాలో ఆమెతో పాటు.. తెలంగాణ బీజేపీలో లాజికల్ గా, పిన్ టు పిన్ మాట్లాడగల వక్తగా పేరున్న రఘునందన్ రావు పేరు కూడా లేకపోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది.. దీంతో తెలంగాణలో బీజేపీ పరిస్థితి ఒకడుగు ముందుకి.. నాలుగడుగులు వెనక్కి అన్నట్లు తయారువావడానికి కారణం... ఇలాంటి నిర్ణయాలే అనే టాక్ మొదలైంది... విజయశాంతి వాక్ చతుర్యం.. రఘునందన్ సబ్జెక్ట్ నాలెడ్జ్ బీజేపీకి అవసరం లేదా.. ఇప్పుడున్న వారంతా అంతకు మించిన వక్తలా అనే చర్చ కూడా తెరపైకి వచ్చింది. దీంతో రాష్ట్ర పార్టీ నాయకత్వం ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది .. దీంతో స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో మార్పులు చేసి ఆఖరికి విజయశాంతి, రఘునందన్ రావు పేర్లను చేర్చి మరో ప్రకటన విడుదల చేశారు ... ఆ క్రమంలో మొత్తం 42 మంది నేతలు తెలంగాణలో బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించనున్నారు ... వీరిలో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. ఇక రాష్ట్ర నేతల జాబితాలో... కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్, రాజా సింగ్, లక్ష్మణ్, డీకే అరుణ, ఎంపీ అరవింద్, జితేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి వారు కూడా ఉన్నారు. అయితే వీరందరి పేర్లు తొలిజాబితాలో ఉన్నప్పటికీ... విజయశాంతి, రఘునందన్ ల పేర్లు లేవు. దీంతో... ఉద్దేశపూర్వకంగానే విజయశాంతిని పక్కనపెట్టారని ప్రచారం జరిగింది... ఇప్పుడు ఆ ఇద్దరి పేర్లు కూడా లిస్టులో చేర్చారు కమలనాథులు...

ఫస్ట్ లిస్టులో పేరు లేకుండా తర్వాత కంటితుడుపుగా తన పేరు జాబితాలో చేర్చడంతో రాములమ్మ బీజేపీ ప్రచారంలో పాల్గొంటారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా తయారైంది.. ఇప్పటికే ఆమెకు కాంగ్రెస్ నుంచి ఆఫర్ వచ్చిందని.. లోక్ సభ ఎన్నికల్లో మెదక్ ఎంపీ టికెట్ ఖాయం చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారన్న ఊహాగానాలు చెలరేగుతున్నాయి... ఇటు చూస్తే రాములమ్మ కూడా బీజేపీ కార్యక్రమాలకు చాలా కాలంగా దూరంగా ఉంటున్నారు.. ఆ క్రమంలో ఆమె పార్టీ మారడానికే డిసైడ్ అయినట్లు కనిపిస్తున్నారంటున్నారు.. తెలంగాణ బీజేపీకి ఉన్న ఏకైక సినీ గ్లామర్ విజయశాంతి.. మరి ఆమె కాల్షీట్ లు ఏ పార్టీకి దక్కుతాయో చూడాలి...

## కాంగ్రెస్లో చేరిన తీన్మార్ మల్లన్న

జరగ్గా.. ఆ ప్రచారానికి తెర దించుతూ ఆయన హస్తం గూటికి చేరారు.గతంలో బీజేపీ పార్టీలో చేరిన మల్లన్న.. అందులో నుంచి బయటకు వచ్చి అధికార పార్టీతో పాటు బీజేపీపై కూడా తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ చేస్తున్నట్టుగానే.. మల్లన్న తీరు ఉండటం ఆ పార్టీ నేతలతో సత్సంబంధాలు కొనసాగించటంతో హస్తం గూటికి చేరనున్నారనే ప్రచారం జోరుగా సాగింది. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న.. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. గతంలో జరిగిన హుజూర్నగర్ ఉపఎన్నికలు, పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్గా పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున ఆయన బరిలోకి దిగుతున్నారన్న ప్రచారం కూడా సాగింది. తెలంగాణలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున సీఎం అభ్యర్థి తీన్మార్ మల్లన్నే అని పార్టీ వర్గాలు సైతం ప్రకటించాయి.

ఈ మేరకు మల్లన్నతో పార్టీ వర్గాలు చర్చలు కూడా జరిపాయి. తెలంగాణలోని మొత్తం 119 నియోజకవర్గాల్లో ఫార్వర్డ్ బ్లాక్ తరఫున పోటీ చేసేందుకు మల్లన్న టీంకు పార్టీ వర్గాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇలా పొలిటికల్ సర్కిల్లో ప్రచారం జరుగుతుండగానే.. ఆయన అనుహ్యంగా సీఎం అభ్యర్థిత్వాన్ని వదులుకొని కాంగ్రెస్ గూటికి చేరారు.



## నోట్ల రద్దు దేశ ఆర్ధిక వ్యవస్థపై ప్రజల జీవనోపాధిపై అతిపెద్ద దాడి

### - కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, నవంబర్ 8**

మోదీ ప్రభుత్వం అనాలోచితంగా చేపట్టిన నోట్ల రద్దుతో సామాన్యులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావని కాంగ్రెస్ గుర్తుచేసింది. నోట్ల రద్దు జరిగి ఏడేండ్లు పూర్తయిన క్రమంలో కాషాయ పాలకులు లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. నోట్ల రద్దు దేశ ఆర్ధిక వ్యవస్థపై, ప్రజల జీవనోపాధిపై అతిపెద్ద దాడిగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అభివర్ణించారు. ఈ అనాలోచిత తప్పుడు నిర్ణయంతో భారతీయులు ఇప్పటికీ ఆ గాయాల నుంచి తేరుకోలేదని ట్విట్టర్ వేదికగా ఆయన రాసుకొచ్చారు. నోట్ల రద్దుతో లక్షలాది చిరు వ్యాపారాలు మూతపడ్డాయని, ఉద్యోగాలు కనుమరుగయ్యాయని, ప్రజలు పొదుపు చేసుకున్న సొమ్ము ఆవిరైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నవంబర్ 8 రాత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో దెబ్బతిన్న ప్రజలు ఏడేండ్ల తర్వాత కూడా సమాధానాల కోసం వెతుకుతున్నారని అన్నారు.కోట్లాది మంది ప్రజలు తమ సొంత డబ్బు కోసం బ్యాంకుల ఎదుట ఎందుకు బారులు తీరాల్సి వచ్చిందని ప్రశ్నించారు. నోట్ల రద్దుతో నల్ల ధనం తుడిచి పెట్టుకుపోయిందా..? ఉగ్రవాద కార్యకలాపాలు నిలిచిపోయాయా..? నకిలీ కరెన్సీ తగ్గుముఖం పట్టిందా..? అని ఖర్గే నిలదీశారు. ఒక్కసారిగా నోట్లను రద్దు చేసినా మనం నగదురహిత ఆర్థిక వ్యవస్థగా ఎందుకు అవతరించలేదని ప్రశ్నించారు.

# లష్కర్ కా షేర్ ఖాన్.. పజ్జన్న

**సికింద్రాబాద్ నియోజకవర్గంలో తిరుగులేని నేతగా గుర్తింపు పొందుతున్న సికింద్రాబాద్ శాసన సభ్యులు డిప్యూటీ స్పీకర్ గా విధులు నిర్వహిస్తున్న పద్మారావు గౌడ్ పై జయభేరి అక్షర ప్రస్థానం కడారి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్...**




✍ జయభేరి, సికింద్రాబాద్:

**అందరూ ఆయనను పజ్జన్న ని ప్యార్ సే పిలుస్తారు.. గదంతే మేము గిట్లనే పిలుస్తాం అని ఆయనను అభిమానించే జనాలు చెప్పే మాట ఇది.. 2014లో సికింద్రాబాద్ శాసన సభ నియోజకవర్గం కు ఎమ్మెల్యేగా ఎన్నికైన పద్మారావు గౌడ్, 2014 నుండి 2018 వరకు తెలంగాణ రాష్ట్ర తొలి ఎక్సైజ్, క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిగా పనిచేసిన పద్మారావు డిప్యూటీ స్పీకర్గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. అంటే సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆయనకు తిరుగులేని నేతగా ప్రజలు ఆయనను తమ గుండెల్లో పెట్టుకొని మరీ పజ్జన్న అని పిలుస్తూ ప్రేమగా అధికారాన్ని కట్టబెడుతున్నారు..**

తెలంగాణ ఉద్యమంలోనూ తనదైన మార్కుతో ఉద్యమానికి ఊపిరి పోసిన పద్మారావు నిక్కచ్చిగా నిజాయితీగా నిర్మోహమాటంగా తన మాట తీరును తన ప్రవర్తన శైలిని ప్రదర్శించే తీరునే ఆ నియోజకవర్గ ప్రజలు ఆయనను అంతగా అభిమానిస్తారు... తన రాజకీయ ప్రస్థానం కార్పొరేటర్ గా మొదలుపెట్టిన ఆయన మంత్రిగా డిప్యూటీ స్పీకర్ గా ఎదిగేందుకు ఆయన జీవితమే దోహద పడిందని చెప్పాలి...

**సికింద్రాబాద్ నియోజకవర్గానికి గతంలో లష్కర్ అనే పేరు ఉంది అందుకే ఇప్పటివరకు లష్కర్ బోనాలు అంటే అక్కడ పద్మారావు గౌడ్ ఉండాల్సిందే.... ఎన్నికలు ఎప్పుడు జరిగిన తేదీ నువ్వు రాసి పెట్టుకో నేనే అక్కడికి వస్తా అనే రీతిగా పజ్జన్న గెలుపు సునాయాసం అవుతుంది.**

ఇక్కడి నియోజకవర్గం ప్రజలు ఎక్కువగా లేబర్ వృత్తిని చేసుకొని జీవనం గడిపే నిరుపేద ప్రజలే ఉంటారు... అంటే వారి జీవన విధానం పూర్తిగా మాస్ గా ఉంటుంది... సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి డివిజన్లో ఏ సమస్య ఉన్న పజ్జన్న అంటే చాలు నేను ఉన్న అంటూ తెలిస్తే పలికే నేతగా మంచి పేరు తెచ్చుకున్నారు... ఇది ఆయన ఎదుగుదలకు దోహదపడుతూ వస్తోంది.. ఎన్నికలంటే ఆయనకు అస్సలు వణుకు భయం బెదురు అనేవి ఆయనలో కనిపించవు... ఎందుకంటే తన నియోజకవర్గంలో ప్రజలు తనను పూర్తిగా అర్థం చేసుకున్నారనే ధీమా కాబోలు... ఆ నియోజకవర్గ ప్రజలు కూడా అలానే ఆలోచిస్తారు ఆయన వస్తున్నారంటే తండోపతండాలుగా గుమికుడి ఆయన వెంట ఆయన బాటే నడుస్తారు...

**సాదాసీదాగా కనిపించే పద్మారావు గౌడ్ తన జీవితాన్ని ప్రస్థానంలో పెట్టిన దగ్గర నుంచి ఏ రోజు బడాబు చూపించలేదు... సంతోషంగా వీధిలో ఓ అరుగుపై కూర్చుని ఇప్పటికీ ఆయన నలుగురితో ముచ్చట పెట్టే తీరు చూస్తే ఔరా అని అనిపించాల్సిందే... ఎంత సమస్య అయినా సరే తన దగ్గరికి వచ్చింది అంటే క్షణంలో పరిష్కరించే తీరు ఆ విధానం ఆయనకే సొంతం ఆ పనిలో ఆయన వ్యక్తిత్వం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న దగ్గరనుంచి ఇప్పటివరకు సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆయన ఓడిపోయింది లేదు... 2014లోనూ 2018 లోనూ ఇప్పుడు 2023 సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టి ఎమ్మెల్యేగా చరిత్రపుటల్లో తన పేరును లిక్కించుకోబోతున్నాడు సికింద్రాబాద్ శాసనసభ్యుడు ఇప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్... ఆయన నియోజకవర్గంలో ఉన్న ప్రజలు వారి జీవన విధానం చుట్టే ఆయన రాజకీయ ప్రస్థానం అత్యున్నత స్థానానికి చేర్చింది...**

సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉండే ప్రజలు వారికి కావలసినవి నిర్మోహమాటంగా పజ్జన్న అంటూ ఆయనతో ముచ్చటిస్తూ తమ సమస్యలను పరిష్కరించుకుంటారు... అందుకే లష్కర్ కి మహారాజ్ అంటే అది పెద్దన్న కాక మరెవరు!? అనే సందేహం కూడా రాకమానదు..

**ఈసారి జరగబోయే సార్వత్రిక ఎలక్షన్లో సికింద్రాబాద్ నియోజకవర్గంలో నుంచి బి ఆర్ ఎస్ పార్టీ టికెట్ మరొకసారి పొందుకొని శాసనసభ్యత్వాన్ని మరొక్కసారి ప్రజాక్షేత్రంలో పెట్టి ప్రజల మద్దతును కోరుతూ వస్తున్న ఆయన చేస్తున్న ప్రచారంలో డివిజన్లోని ప్రతి గల్లీ గల్లీ లోని ప్రజలు ఆయనకు జేజేలు పలుకుతుండడమే ఆయన విజయానికి సంకేతంగా కనిపిస్తుంది...**

నిజానికి ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం ప్రజల చేత ప్రజల ఎన్నుకోబడిన నాయకుడే శాసనసభ్యులు అవుతాడు ఇది అక్షర సత్యంగా సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రజా మద్దతును కూడగట్టుకుంటున్నారు.. చూడాలి నవంబర్ 30వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గంలో నుంచి అన్ని పార్టీల శాసనసభ్యులు పోటీ పడుతున్న తరుణంలో సికింద్రాబాద్లో గెలుపు ఖాయం అనిపించేది టిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ దక్కుతోంది... ఇది జయభేరి అక్షరం సాక్షిగా కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ జరిపిన సర్వేలో వెల్లడైన నగ్న సత్యం.....



...✍ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

సీనియర్ జర్నలిస్ట్

## 2023 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర

డిప్యూటీ స్పీకర్, గా విధులు నిర్వహిస్తున్న బీ.ఆర్.ఎస్. సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని జీ హెచ్ ఎం సీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కలిసి మధ్యాహ్నం తన నామినేషన్ పత్రాన్ని అందించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేశామని అన్నారు. ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహిస్తున్నానని సికింద్రాబాద్ నియోజకవర్గం లో తనకు మంచి ఆదరణ లభిస్తోందని, తిరుగులేని ఆధిక్యతతో విజయం సాధించడం ఖాయమని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అన్న తమ్ముడు అని ప్రేమగా తెలుసుకునే మనస్తత్వం కలవాలని అలాగే వారి సమస్యలను వారి కుటుంబంలో ఒకడిగా తెలుసుకుంటూ పరిష్కరిస్తూ వస్తున్న ఈ సందర్భంగా కచ్చితంగా ఈసారి బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేస్తామని తన ప్రగాఢ నమ్మకాన్ని తెలిపారు.. అలాగే జయభేరి న్యూస్ తో మాట్లాడుతూ... ప్రజలు గొంతెమ్మ కోరికలు కోరరు అని వారి కనీస అవసరాలను తీర్చితే చాలు ప్రజలు తమ గుండెల్లో నాయకుడ్ని పెట్టుకుంటారని అలాంటి కోవలోనే నేను ఇన్నేళ్లుగా ఇక్కడ శాసనసభ్యుడిగా కొనసాగుతున్నానని ఇలాంటి అవకాశం ఇచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన సికింద్రాబాద్ తన నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.. అలాగే ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడవసారి ఘన విజయంతో తెలంగాణ ప్రజలు గెలిపించాలని తెలంగాణ ప్రజలను ఆయన కోరారు...



# ఎమ్మెల్యేల ఓటమి కోసం ఎమ్మెల్సీల ప్లాన్ ?

✍ జయభేరి, వరంగల్, నవంబర్ 8:

అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఇప్పుడు ఆ పార్టీకి కొరకరాని కొయ్యగా తయారయ్యారు. తమదైన శైలిలో వ్యవహారం నడిపిస్తున్నారు. టికెట్ రాలేదన్న అక్కసుతో అభ్యర్థులకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. పార్టీ కోసమే పనిచేస్తున్నట్టు నటిస్తున్నా ఫీల్డులో మాత్రం అభ్యర్థిని ఓడించేందుకే వ్యూహాలు రచిస్తున్నారని నాయకత్వం గ్రహించింది. ఎన్నికల ప్రచారంలో ఏ ఎమ్మెల్సీ తీరు ఎలా ఉన్నదో నిఘా వర్గాలు ఎప్పటికప్పుడు ప్రగతి భవన్కు రిపోర్టు అందిస్తున్నాయి. టికెట్ దక్కలేదని కోపంతో పలువురు ఎమ్మెల్సీలు పార్టీ వ్యతిరేక కార్యకాలాపాలను ప్రోత్సహిస్తున్నారనే ఇన్పుట్స్ గులాబీ బాస్కు చేరాయి.టికెట్ కోసం పలువురు ఎమ్మెల్సీలు చివరి నిమిషం వరకూ తీవ్రంగా ప్రయత్నించారు. కానీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే కేసీఆర్ మళ్లీ టికెట్లు ఇచ్చారు. దీంతో వారు నిరాశకు లోనయ్యారు. పార్టీ తరఫున కొన్ని బాధ్యతలు భుజాన వేసుకోక తప్పలేదు. అభ్యర్థులకు సహకరిస్తామని చెప్తున్నా రెండు నెలల కార్యాచరణ మాత్రం ఆశించిన స్థాయిలో లేదని నాయకత్వం గ్రహించింది. పార్టీ సమావేశంలోనే కొద్దిమంది ఎమ్మెల్సీలకు కేసీఆర్ వార్నింగ్ ఇచ్చారు. కలిసి పనిచేయాలని స్పష్టం చేశారు. అయినా ఎమ్మెల్సీల పనితీరులో మార్పు రాలేదనే ఫీడ్బ్యాక్ వచ్చింది.అభ్యర్థిని గెలిపించే బాధ్యతను వారి భుజాన వేసినా పార్టీ ఆదేశం మేరకు సహకారం ఇవ్వడంలేదనేది తేలిపోయింది. దీనికి తోడు ఎమ్మెల్సీలు వారి అనుచరులకు నోటిమాటగా ఆదేశాలిచ్చి అభ్యర్థికి సహాయ నిరాకరణ చేస్తున్నట్లు పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు వస్తున్నాయి. సహకారం అందించడానికి బదులుగా ఓడించడానికి లోపాయకారీగా పనిచేస్తున్నట్లు తేలడం




అధినేత ఆగ్రహానికి కారణమైంది. కుల సంఘాల లీడర్లకు ఫోన్ చేసి, వ్యతిరేకంగా పనిచేయాలని సూచించిన విషయం బాస్కు తెలిసిందని సమాచారం. ఇంటిలిజెన్స్ రిపోర్ట్ కూడా ఇదే తరహాలోనే వచ్చినట్టు తెలిసింది. తాండూరు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనందుకు పరిహారంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి కేసీఆర్ మంత్రి పదవి ఇచ్చారు. కానీ తాండూరులో అభ్యర్థిగా ఉన్న పైలట్ రోహిత్రెడ్డి విజయం కోసం పనిచేయడంపై దృష్టి పెట్టకుండా, కొడంగల్లో పోటీ చేస్తోన్న తన సోదరుడు నరేందర్ రెడ్డిని గెలిపించుకునేందుకే ఆరాటపడుతున్నట్టు ప్రచారం ఉంది. తాండూరులో ఉన్న పట్నం అనుచరులు కూడా రోహిత్రెడ్డి వర్గానికి సహకరించడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.భూపాలపల్లి టికెట్ రాకపోవడంతో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి స్థానికంగా ప్రచారం చేయకుండా, ఎక్కువ సమయం హైదరాబాల్లోనే గడుపుతున్నారు. అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి వ్యతిరేకంగా పనిచేయాలని తన అనుచరులకు ఫోన్ చేసి చెప్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. వైఎస్సాఆర్టీపీ చెందిన ఓ స్థానిక లీడర్ ఇటీవల బీఆర్ఎస్లో చేరేందుకు రెడీ అయినా బెడిసికొట్టేలా చక్రం తిప్పారన్న కంప్లైట్స్ వచ్చాయి. ఆయన కొడుకు సైతం అభ్యర్థి విజయం కోసం పనిచేయం లేదని నిఘా వర్గాలు అధినేతకు తెలిపాయి. నాగార్జునసాగర్ టికెట్ ఇవ్వనందుకు ఎమ్మెల్సీ కోటిరెడ్డి సైతం అక్కడి సిట్టింగ్ అభ్యర్థి నోముల భగత్కు సహకరించడం లేదని పార్టీ పెద్దలకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో కోటిరెడ్డి కదలికలపై పార్టీ నాయకత్వం నిఘా పెట్టి క్షేత్రస్థాయి నుంచి వివరాలను తెప్పించుకున్నది. ఆయన నెల రోజుల యాక్టివిటీస్ను రిపోర్టు రూపంలో సేకరించింది. అయితే భగత్ వర్గీయులే కోటిరెడ్డి వర్గంతో దూరంగా ఉంటున్నట్టు ఫీడ్బ్యాక్ వచ్చింది. ఒకవైపు ప్రత్యర్థి పార్టీకి గ్రౌండ్ బలపడుతున్నదనే పరిస్థితి కళ్లముందు కనిపిస్తున్నా అభ్యర్థికి, ఎమ్మెల్సీకి మధ్య గ్యాప్ రావడం పార్టీని ఆందోళనలో పడేసింది.స్టేషన్ ఘన్పూర్ టికెట్ ఇవ్వకపోవడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్య చాలారోజుల పాటు అసంతృప్తితో ఉన్నారు. అలిగిన ఆయనను కూల్ చేయడానికి రాష్ట్ర నేతలు వారి వంతు ప్రయత్నాలు చేశారు. చివరకు అభ్యర్థిగా ఉన్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి సహకరించేలా ఒప్పించారు. రైతుబంధు సమితి రాష్ట్ర చైర్మన్ పదవి ఇచ్చి సంతృప్తి పర్చే ప్రయత్నమూ జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇందిర పేరును ఖరారు చేయడంతో సీన్ మారిపోయింది. రాజయ్యకు ఇందిర సమీప బంధువు (సోదరి వరుస) కావడంతో ఆమె గెలుపు కోసమే పనిచేస్తున్నారన్న ఫిర్యాదులు రాష్ట్ర నాయకత్వానికి చేరాయి. కడియం శ్రీహరి సైతం రాజయ్యపైనా, ఆయన అనుచరులపైనా ఆధారపడకుండా, వారి సహకారాన్ని కోరకుండా సొంత టీమ్కే ప్రయారిటీ ఇస్తున్నట్టు తేలింది.అసెంబ్లీ టికెట్ ఆశించినా ఊహించని నిరాశ ఎదురుకావడంతో అభ్యర్థికి ఉన్న గ్రౌండ్ను డిస్టర్బ్ చేసి సెగ్మెంట్లో వారి పెత్తనాన్ని కొనసాగేలా ఎమ్మెల్సీలు పని చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అభ్యర్థులు గెలిస్తే అటు సెగ్మెంట్లో బలపడతారని, వారిదే పెత్తనమవుతుందని, పార్టీలోనూ హీరోలుగా చెలామణి అవుతారని, చివరకు తమ రాజకీయ భవిష్యత్ ఏమవుతుందోననే ఆందోళనే ఇందుకు కారణమని పార్టీ ఒక స్పష్టతకు వచ్చింది. ఈ భయంతోనే అభ్యర్థులకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీలు పావులు కదుపుతున్నట్టు నాయకత్వం భావిస్తున్నది. పార్టీ ప్రచారానికి దూరంగా ఉండడం, అంటీముట్టనట్టుగా వ్యవహరించడం ఇందులో భాగమేనని గ్రహించింది.

# 30 నాడు కారుకు ఓటు గుద్దుర్రి..
## తరువాత సన్న బియ్యం పట్టుర్రి

**జయభేరి, మల్లాపూర్ :**

ఉప్పల్ నియోజకవర్గం, మల్లాపూర్ డివిజన్, వియన్ఆర్ గార్డెన్స్ లో బీఆర్ఎస్ ఉప్పల్ నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి కి మద్దతుగా మహిళ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైద్య,ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీ పుర్ రాజు, ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జీ రావుల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, పలువురు బిఅర్ఎస్ మహిళా కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, పార్టీ మహిళా కార్యకర్తలు దాదాపు 5000 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ... నాడు ఉప్పల్ నియోజకవర్గం మహిళలు పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాటి మంత్రులను నిలదీశారు.ఇవాళ కారు గుర్తుకు ఓటు వేస్తాం అని భారీ సంఖ్యలో వచ్చి మద్దతు తెలుపుతున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసుకున్నాము. ఇవాళ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసుకున్నాము. మన ప్రభుత్వం సహకారంతో ఉప్పల్ స్కైవే ఏర్పాటు చేసుకున్నాము. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళులూ నిర్మించుకున్నాం. గడిచిన 10 సంవత్సరాల కాలంలో మన ఉప్పల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. రాబోయే ఎన్నికల్లో కూడా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో బండారి లక్ష్మా రెడ్డి ని గెలిపించాలి. అభివృద్ధిని కొనసాగించాలి అని కోరుతున్న. ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. ఇవాళ మహిళ సమ్మేళనికి వచ్చిన మహిళలకు కృతజ్ఞతలు. గడిచిన 10 సంవత్సరాల కాలములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇక్కడ చేపట్టడం జరిగింది. దేశంలో ఎక్కడ లేనివిధంగా ఇవాళ రాష్ట్రంలో మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోంది. న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, బీడీ కార్మికులకు పెన్షన్, ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. మహిళలకు మా ట్రస్ట్ ద్వారా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నాం. కేసీఆర్ భరోసా తో ఇవాళ రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం, కేసీఆర్ భరోసాతో ప్రతి ఇంటికి భీమా, పెన్షన్ పెంపు, గ్యాస్ 400 లకె ఇస్తున్నారు మన ముఖ్యమంత్రి కేసీఆర్. మీరందరూ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్న.





**మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...** అక్క చెల్లెళ్లు కొంత ఆలోచన చేయాలి. కేసీఆర్ వచ్చాక ఏంచేశారు...కాంగ్రెస్ ఏం చేసిందో ఆలోచన చేయాలి. పొద్దున లేస్తే మంచి నీళ్లకు ఇబ్బందులు ఎలా ఉండెనో గుర్తు చేసుకోవాలి. ఆనాడు మంచి నీళ్ళ కోసం ఎన్ని ఇబ్బందులు పడ్డారో కానీ ఇవాళ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటింటికి నీళ్లు ఇస్తున్నారు. ఆనాడు మహిళలు బిందలతో ఎక్కడో ఉన్న బోరు బావుల దగ్గరకు వెళ్లి నీళ్లు తెచ్చే వారు కానీ ఇప్పుడు మీ ఇంట్లోకె నీళ్లు వస్తున్నాయి. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటింటికి మంచి నీళ్ళు ఇచ్చారు. ఇవాళ ఇదే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కాఫీ కొట్టి హర్ ఘర్ కా జల్ అని పథకం పెట్టారు. మనం ఇచ్చే మిషన్ భగీరథ పథకంను కేంద్ర ప్రభుత్వం స్వయంగా కొనియాడారు. అప్పట్లో నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనేవాళ్ళు... కానీ ఇప్పుడు నేను పోత బిడ్డ సర్కార్ దవాఖానకు అంటున్నారు. మీ బస్తిలోనే మీ సుస్థిని బస్తి దవాఖానలో నయం చేసినం. ఉప్పల్ నియోజకవర్గంలో 100 పడకల హాస్పిటల్ మంజూరు చేశాం. ఇప్పటికే ఇక్కడ అనేక బస్తి దవాఖానలు వచ్చాయి. లక్ష్మా రెడ్డిని గెలిపిస్తే మరిన్ని బస్తి దవాఖానలు వస్తాయి. మునపటి లాగా వైద్య రంగం ఉందా... పిల్లలు పుడితే ఇంటి దగ్గర దించే వరకు కూడా మనదే బాధ్యత. కేసీఆర్ కిట్ ఇచ్చారు మన కేసీఆర్. ఆడబిడ్డకు అండగా మన కేసీఆర్ నిలిచారు. ఆడబిడ్డకు మేనమామ లాగా కల్యాణ లక్ష్మి తెచ్చారు. మొదట 50 వేలు ఇచ్చారు... తరువాత 75 వేలు ఇప్పుడు 100116 ఇస్తున్నారు. కడుపులో బిడ్డ పడ్డప్పుడు నుండి బిడ్డ పెళ్లి అయ్యే వరకు మన ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. పిల్లల చదువు కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. పిల్లల విదేశీ విద్య కోసం "విదేశీ విద్య" పథకం పెట్టారు. కేసీఆర్ వచ్చాక హైదరాబాద్ లో ఒక్క పేకాట క్లబ్ లేదు అన్ని క్లోజ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వస్తే మళ్ళీ ఈ పేకాట క్లబ్ వస్తాయి అవి వస్తే మళ్ళీ మహిళల పుస్తెలు అమ్ముడే. అంటే కాంగ్రెస్ గెలుచుడు వద్దు... ఈ పేకాట క్లబ్ ల గబ్బు వద్దు. కేసీఅర్ చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించారు. మొదట పెన్షన్ 1000 రూపాయలు ఉండే తరువాత రెండు వేలు చేశారు. ఇప్పుడు 5 వేలు చేస్తాం అంటున్నారు. మన ముఖ్యమంత్రి మాట తప్పని ముఖ్యమంత్రి కేసీఆర్. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం పెట్టిన మహిళల పేరుతోనే పెట్టారు. గృహ లక్ష్మీ, కల్యాణ లక్ష్మీ, ఇప్పుడు సౌభాగ్య లక్ష్మీ పెట్టారు. ఈ సారి కారు ఓటు వేసి గెలిపించండి ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ షాప్ లలో సన్న బియ్యం ఇస్తాం అని మన ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పాడు.

**30 నాడు కారుకు ఓటు గుద్దుర్రి... తరువాత సన్న బియ్యం పట్టుర్రి.** సంవత్సరం కు 1,13,000 రూపాయల పథకాలతోపాటు గ్యాస్ సిలిండర్ 400 కె ఇస్తాం. బీజేపీ వాళ్ళు మహిళల గోస పుచ్చుకుంటుంది. మన ముఖ్యమంత్రి 400 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారు. చెప్పుడు మాటలు విని బీజేపీ, కాంగ్రెస్ ఓటు వేసుడు అవసరమా...

**నమ్మకానికి మారు మన కేసీఆర్**

కర్ణాటక లో ఇవాళ కరెంట్ కటకటలు... గ్యారెంటీ లు లేవు పాడు లెవు అలాంటి కాంగ్రెస్ మనకు అవసరమా. ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక కరువు లేదు... కర్ఫ్యూ లేదు. ఆనాడు కాంగ్రెస్ అయంలో కర్ఫ్యూ లు... కరవులు. రాజస్థాన్ లో ఇవాళ మహిళలకు రక్షణ లేదు.అలాంటి కాంగ్రెస్ పార్టీ మనకు ఎందుకు. షి టీం లు పెట్టి ఇక్కడ ప్రతి మహిళకు రక్షణ కల్పించారు. కేసీఆర్ భీమా ... ప్రతి ఇంటికి ధీమా అనే పథకం ఇవాళ పెట్టుకున్నము. ప్రతి కుటుంబానికి ఈ 5 లక్షల ఆర్థిక భరోసా ఇస్తుంది. రైతు భీమాతో ఎన్నో కుటుంబాలకు ఆసరా అయ్యాయి... ఇవాళ కేసీఆర్ భీమా తో కూడా ప్రతి కుటుంబానికి ఆసరా అవుతుంది. లక్ష్మా రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్న. కారు గుర్తుకు ఓటు వేసి మల్లోక్కసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించాలి.



## బిఎస్పీ ని వీడి బియారెస్ కారెక్కిన ఎడ్ల పరమేశ్వర్

**జయభేరి, ఉప్పల్:**

కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని, కేసీఆర్ భరోసా మేనిఫెస్టో చూసి ఆకర్షితులై బహుజన సమాజ్ వాది పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఉప్పల్ అసెంబ్లీ ఇంచార్జ్, ఎడ్ల వాణి పరమేశ్వర్ బియారేస్ సీనియర్ నాయకులు మాస శేఖర్ అధ్వర్యంలో, బియారెస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బిఎస్పి పార్టీని వీడి బియారెస్ లో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వగతం తెలిపుతూ, ఉప్పల్ నియోకజవర్గంలో బియారెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని సూచిస్తూ, భవిష్యత్ లో సముచిత స్థానం లభిస్తుందని హామీనిచ్చారు.



## బిఆర్ఎస్ లో భారీ చేరికలు

**జయభేరి, ఉప్పల్ :**

కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, రోజురోజుకి బియారెస్ పార్టీకి పెరుగుతున్నఆదరణ చూసి, బియారెస్ మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, చిలుకానగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకిని బాల్ రెడ్డి, మెట్టు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎడ్ల బాల్ రెడ్డి, పిన్నపు రెడ్డి మల్లారెడ్డి, ల్యాగ నర్సింహా రెడ్డి, ల్యాగ సంతోష్ రెడ్డి, పాతపల్లి శ్రీనాథ్ రెడ్డి, పొన్నాల రాంరెడ్డి తదితరులు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



## బిఎల్ఆర్ కు వినూత్నంగా స్వాగతం పలికిన ఓటర్లు

**జయభేరి, నాచారం:**

ఉప్పల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గులాబీ జెండాను ఎగరేసే దిశగా అవిశ్రాంతంగా కష్టపడుతూ, ప్రచారంలో జోరు పెంచిన బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు, ఈరోజు నాచారం డివిజన్ లో కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ గారితో కలిసి ఇంటింటికి తిరుగుతూ, విస్తృతంగా ప్రచారం చేస్తుండగా, నాచారం ఓటర్లు జై కేసీఆర్, జై బిఎల్ఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కేసీఆర్, బిఎల్అర్ ఫోటోలతో, సంక్షేమ పథకాల ప్లకార్డ్ లతో వినూత్నంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నాచారం డివిజన్ రామ్ రెడ్డి నగర్ అభివృద్ధి బాధ్యత నాదంటూ, మీ అందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటానని, బిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత అధికారులని నావెంటే తీసుకొచ్చి, ఇక్కడ నిలబెట్టి పని చేపిస్తానని హామీనిచ్చారు. మా బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా మీకు ఏ అవసరం వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని, మీరు నాకోసం రానున్న 20 రోజులు పనిచేస్తే, మీకోసం నేను 5సంవత్సారాలు పనిచేస్తానని భరోసా ఇచ్చారు. అందరూ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీ తో గెలిపియ్యాలని కోరారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు జంగన్న నామినేషన్

**జయభేరి, మేడిపల్లి :**

ప్రియమైన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నమస్కారం. నేడు 09వ తేదీ గురువారం నాడు ఉదయం మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ MLA అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్ నామినేషన్ దాఖలు చేస్తారు. కావున ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు ఉద్ధమర్రి నరసింహారెడ్డి, మేడ్చల్ మాజీ MLA మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీ.పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ZP చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి కాంగ్రెస్ పార్టీ A,B బ్లాక్ అధ్యక్షులు, ప్రదాన కార్యదర్శులు, యుత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, NSUI, సేవా దల్, ఎస్సీ సెల్, బీసీ సెల్, ఎస్టీ సెల్, మునిసిపల్ కార్పొరేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, మునిసిపాలిటీల అధ్యక్ష కార్యదర్శులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ హాజరు కావాలని మనవి.




## ప్రజలు ఏకమైతే సారూ ఉండడు కారు ఉండదు

**జయభేరి, మేడిపల్లి :**

BJR నగర్ డోర్ టు డోర్ కార్యక్రమములో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ MLA అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. శాంతినగర్ నుండి BJR కాలనీ వరకు సాగిన ర్యాలీ లో వందలాదిగ పాల్గొన్న జవహర్ నగర్ ప్రజానీకం.



## బిఎల్ఆర్ కు బ్రహ్మరథం పడుతున్న చర్లపల్లి ఓటర్లు

**జయభేరి, చర్లపల్లి:**

చర్లపల్లి డివిజన్, ఈసీ నగర్ కాలనీలో, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో, ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి బియారెస్ సైన్యంతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఏ కాలనీకి వెళ్లినా, ఓటర్ల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. మహిళా ఓటర్లు అయితే మంగళ నీరాజనాలు పడుతూ, వీర తిలకాలు దిద్ది విజయోస్తూ అంటు దీవిస్తున్నారు. ఓటర్ల దీవెనలతో ఉత్సహంగా ముందుకు సాగుతున్న బండారి లక్ష్మారెడ్డికి దారి పొడవునా టపాసులు పేలుస్తూ, డప్పు చప్పుళ్లతో, జై కేసీఆర్, జై బిఎల్ఆర్ నినాదాలు చేస్తూ, మేనిఫెస్టో ప్లకార్డుల ప్రదర్శిస్తూ చర్లపల్లి ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా తనకు మద్దతు తెలుపుతున్న ఓటర్లకు బండారి లక్ష్మారెడ్డి గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపూతూ... చర్లపల్లి డివిజన్ బాధ్యత తనదేనని హామీనిచ్చారు. ఎవ్వరి ఏ సమస్య వచ్చినా నేరుగా నన్నే కలవండి, నేనే నేరుగా మీ సమస్య పరిష్కరిస్తా అంటూ భరోసా ఇచ్చారు. అధికారంలో లేకుండానే, నాకు టికెట్ రాగానే, ఉప్పల్ నియోజకవర్గ ప్రజల అవసరార్థం 100 పడకల ఆసుపత్రి తీసుకొచ్చానన్నారు. మీరు దీవించి అధికారం ఇస్తే మీ ఇంటి బిడ్డలాగా మీకు అన్నివిధాలుగా సేవ చేస్తానన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు చెప్పే అమలుకాని హామీలు నమ్మి మోసపోయి గోసపడొద్దంటూ, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని, భరోసా ఇచ్చే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ఇష్ట పడుతూ, కాంగ్రెస్ పార్టీని వీడి బియారెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధిలో తెలంగాణలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవాలంటే మీరందరూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో బియారెస్ పార్టీని గెలిపియ్యాలని కోరారు. ఈ ప్రచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు డప్పు గిరి, బాల్ రెడ్డి, ప్రభు గౌడ్, మహేష్ గౌడ్, సత్తి రెడ్డి, రాజేష్ వంశరాజ్, ఎంకిరాళ్ల నర్సింహా, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కాప్ర డివిజన్ బూత్ కమిటీ శిక్షణ శిబిరం

**జయభేరి, కాప్ర :**

ఉప్పల్ నియోజకవర్గం, కాప్ర డివిజన్, మల్లా రెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన "బూత్ కమిటీ శిక్షణ శిబిరానికి" ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి బూత్ స్థాయి కార్యకర్తలకు, క్లస్టర్ ఇంఛార్జిలకు, గడప గడప కు BRS పార్టీ మానిఫెస్టో ను ఎలా తీసుకెళ్లాలి, గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏ విధంగా అవగాహన కల్పించాలి, అలాగే కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితే రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకోబోతున్న కార్యక్రమాల గురించి ఓటర్లకు స్పష్టంగా వివరించాలని భూత్ కమిటీ సభ్యులకు క్లుప్తంగా తెలిపారు. మన ముందున్న ఈ కొన్ని రోజులకు సంబంధించి పకడ్బందీ ప్రణాళికతో ప్రజల ముందుకు వెళ్ళి, భారీ ఎత్తున ప్రచారం చేసి ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత బూత్ కమిటీ సభ్యులదేనని, దానికి అనుగునంగా, సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్, డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, బైరి నవీన్ గౌడ్, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వేదమంత్రోత్సవాల మధ్య ఏకగ్రీవ తీర్మానం

**జయభేరి, ఉప్పల్:**

పేదప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా తక్షణమే స్పందించి ఆదుకునే దయాగుణం కలిగిన గొప్ప నాయకుడు బండారి లక్ష్మారెడ్డి గెలుపులో భాగస్వాములం అవుతామని తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ... బియారెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో అసెంబ్లీకి పంపిస్తాం అంటూ, ఉప్పల్ డివిజన్, గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి 225కుటుంబాల ఓటర్లు సంతకాలు చేసి, 2400 ఓట్లను వేపిస్తామని వేద మంత్రోత్సవాల మధ్య ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నాకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఏకగ్రీవ తీర్మానం చేసిన గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు. గతంలో నేను ఇచ్చిన మాటను రేపు బియారెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెరవేరుస్తానని మాట ఇస్తున్నాను. మీ కాలనిలో ఏం అవసరం వచ్చినా నా దృష్టికి తీసుకురండి నేను పరిష్కరిస్తానంటూ హామీ ఇస్తున్నాను. కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ చొరవతో ఉప్పల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని , మరింత అభివృద్ధి చెందాలంటే బియారెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేసీఆర్ గారు మూడవసారి ముఖ్యమంత్రి అవ్వాలని, అందుకు



మీరందరూ కారు గుర్తుకు ఓటు వేస్తూనే, తమ ఇరుగుపొరుగు వాళ్ళకి కూడా చెప్పి ఓటు వేపించి భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు జి.దేవేందర్ రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, కె.చొక్కచారి, అధ్యక్షులు సుజారవి సత్యపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పి.హేమలత, ఖాదర్ వలీ, జనరల్ సెక్రెటరీ పి.వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ చిందం గణేష్, ఏ.పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## ఘనంగా ఎంపీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ అన్నారు.బుధవారం గుండ్లపోచంపల్లిలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాణా సంచా కాల్చి కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం సాయిపేట శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యకర్తలకు వెన్నంటే ఉంటూ వారిలో మనోధైర్యాన్ని పెంచుతూ అందరిలో జోష్ నింపుతున్న రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుణ్ణి కోరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావాలని, మేడ్చల్ లో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, నాయకులు గడిలా కృష్ణారెడ్డి, సుంకరి శంకర్, యాదగిరి, వీర స్వామి, కృష్ణ రెడ్డి, బాపురెడ్డి, మల్లేష్ ముదిరాజ్, కోమలత, సాయిపేట మల్లేష్, సురేందర్ రెడ్డి, నవీన్, కిషన్, నందుబయదవ్, మాధవ్ రెడ్డి, సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపుకై పాటుపడదాం మైనంపల్లి హనుమంతరావు

**జయభేరి, శామిర్ పేట్:**

మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం రానుందని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మూడు చింతల పల్లి మండల వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి మైనంపల్లి హన్మంత రావుని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అందరూ కలిసి పని చేయాలని అన్నారు,ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, వారు ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఇంటికి సాగ నంపాలని అన్నారు.



## జోరుగా సాగుతున్న గడప గడపకి కాంగ్రెస్ కార్యక్రమం

**జయభేరి, మేడిపల్లి :**

జవహర్ నగర్ మున్సిపాలిటీలోని కార్మిక నగర్, అరుంధతి నగర్, మల్కారం లో ఏర్పటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికీ హాజరైన మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ.... కాలనీ లో పెద్ద సమస్య గా మారిన డంపింగ్ యార్డ్ సమస్యకి పరిష్కారం చూపే భాద్యత నాదీ , మేడ్చల్ లో అభివృద్ధి జవహర్ నగర్ తోనే ప్రారంభం అవుతుంది , ఇల్లు లేని పెదవాలకి ఇల్లుకట్టిస్తా అని అన్నారు. కార్యక్రమములో జవహర్ నగర్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వచ్చేది జంగన్న పోయేది మల్లన్న

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఏర్పటు చేసిన గడప గడపకి కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్ కూతురు డా.సరిత, కోడలు స్పందన. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుంచి రైతు రుణ మాఫీ వరకు, దళితులకి మూడు ఎకరాల భూమి, కేజీ నుంచి పీజీ ఉచిత విద్య వరకు కేసీఆర్ అన్నీ బూటకపు మాటలు చెప్పారని, ప్రజలు కేసీఆర్ ను నమ్మి మోసపోకండి అని అన్నారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

### ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు.. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

**జయభేరి, శామిర్ పేట్:**



సాధారణ ఎన్నికలు 2023,ఎన్నికల నియమావళి లో బాగంగా గా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా లో అన్ని శాఖల నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, తో కలిసి ఎన్నికల వ్యయం , ఎక్సైజ్, జీఎస్టీ, ఎంసిసి, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై ఆయా నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. , జిల్లాలోని ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలని,ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమక్షించుకుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాలలో తగు రీతిలో విచారణ నిర్వహించి తప్పనిసరిగా రశీదులు అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా తగిన ఆధారాలను చూపించి నగదును విడిపించుకునే వెసులుబాటు ఉంది అనే విషయాన్ని వివరించాలని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ గురించి తెలియజేయాలని సూచించారు. నోడల్ అధికారులు ప్రతి రోజు ఎన్ని కేసులు బుక్ చేస్తున్నాము వాటి యుక్కా వివరములు పూర్తిగా తెలపాలి అని నోడల్ అధికారులు ప్రతి రోజు తమ రిపోర్ట్ లు ఒక నిర్ణిత మైన ఫార్మాట్ లో అని సమర్పించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం, ఇతర విలువైన అభరణాల విషయము లో నోడల్ అధికారులు అందరూ మరింత సమన్వయ తో ముందుకు పోవాలని తెలిపినారు .ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిందిగా ఆకాంక్షించారు. అలాగే ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ సమావేశము లో నోడల్ అధికారులు , డీసీవో శ్రీనివాస మూర్తి, డీటీవో నర్సింహ , ఎక్సైజ్ సూపరింటెండెంట్లు అరుణ్ కుమార్, విజయ భాస్కర్, జీఎస్టీ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 41 నామినేషన్లు దాఖలు

### జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ గౌతమ్

**జయభేరి, శామిర్ పేట్:**



రాష్ట్ర శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మేడ్చల్ జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి బుధవారం రోజున 41 నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపినారు.

**మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి (17 ) మంది నామినేషనలు :** 01) CH. మల్లారెడ్డి,,భారత్ రాష్ట్ర సమితి, 02)మురళీధర్ పెద్దపల్లి, స్వతంత్ర అభ్యర్థి, 03) జంగయ్య ఈదులకంటి, స్వతంత్ర అభ్యర్థి , 04)కులకర్ణి పవన్ కుమార్, స్వతంత్ర అభ్యర్థి, 05)వీర వెంకట కృష్ణ మోహన్ కందేపి, స్వతంత్ర అభ్యర్థి, 06) బాల సుబ్రహ్మణ్యం ఊర, స్వతంత్ర అభ్యర్థి, 07) జైపాల్ రెడ్డి గుమ్మడి, స్వతంత్ర అభ్యర్థి, 08) బలిజపల్లి చంద్ర మౌళి, స్వతంత్ర అభ్యర్థి,. 09) నవీన్ కుమార్ సాయిని, స్వతంత్ర అభ్యర్థి, 10) రామంచర్ల శ్రీకాంత్, స్వతంత్ర అభ్యర్థి, 11) కంటే సాయన్న, స్వతంత్ర అభ్యర్థి, 12) పల్లవి సాంబయ్య,, దళిత బహుజన పార్టీ, 13) పుల్లూరి రవి, స్వతంత్ర అభ్యర్థి,, 14) ఒక్కరం చౌదరి,,స్వతంత్ర అభ్యర్థి, 15) మిట్ట నర్సయ్య గౌడ్, స్వతంత్ర అభ్యర్థి, 16) చింతల అంకాలమ్మ భరోసా పార్టీ,, 17) శ్రీలత కుంభం, స్వతంత్ర అభ్యర్థి.

**మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి (07) నామినేషనలు:** 01) రవికోటి మదన్ మోహన్, స్వతంత్ర అభ్యర్థి, 02) పద్మజ గడ్డం, ప్రజా ఏక్తా పార్టీ, 03) షైక్ ఫైయజ్ అహ్మద్ , దేశ్ జనహిత పార్టీ. 04) విగ్నేశ్వర్ రెడ్డి పీసారి , స్వతంత్ర అభ్యర్థి. 05) ఏ. రాజేందర్, భారతీయ జనతా పార్టీ, 06) చుండి శోభన్ బాబు, తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ , 07)కందిబండ నరసింహ రావు, స్వతంత్ర అభ్యర్థి.


**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి (08) నామినేషనలు:** 01)చౌదరి గారి స్వాతిక, విద్యార్థుల రాజకీయ పార్టీ , 02) తోట సువర్ణ, ఇండియా ప్రజా బంధు పార్టీ, 03)రసూరి చంద్ర శేఖర్, రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా, 04) మహమ్మద్ మహిషన్, స్వతంత్ర అభ్యర్థి, 05)దుర్గ రావు దూలం, స్వతంత్ర అభ్యర్థి, 06) కార్తీక్ యాదవ్ మేకల, సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి, 07) కార్తీక్ యాదవ్ మేకల, స్వతంత్ర అభ్యర్థి, 08) దొంతుల రమేష్ ముదిరాజ్, అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్.

**కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి (03) నామినేషనలు:** 01) మీదింటి అచ్యుతానంద్, ప్రజా ఏక్తా పార్టీ, 02) చుక్క తిరుపతి, మార్క్సిస్ట్ కమ్యూనిటీ పార్టీ అఫ్ ఇండియా, 03) మామిళ్ళ ఆనంద్, ఇండియా ప్రజా బంధు పార్టీ.

**ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి (04) నామినేషనలు:** 01) పరమేశ్వర్ రెడ్డి మందుముల, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, 02)ఎం , జగదీష్ రాజ్, శివ సేన, 03) చింత గణేష్, ధర్మ సమాజ్ పార్టీ , 04) బేతనభట్ల శివ కుమార్, విశ్వా భరత్ పార్టీ. జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని ప్రక్రియ ప్రారంభం అయిన నాటి నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 73 నామినేషన్లు దాఖలయ్యాయి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్ కు క్యూ కడుతున్న కర్ణాటక కాంగ్రెస్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 8 :**



ఈ నెలలోనే జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక కాంగ్రెస్ నేతలు భారీగా ప్రచారం చెయ్యడానికి సిద్దం అయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) క్లస్టర్ ఇన్చార్జ్లు, క్షేత్ర పరిశీలకులను నియమించింది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయావకాశాలను పెంచుకునే ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్ణయించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్తో పాటు నియమితులైన కర్ణాటక నేతలందరూ నవంబర్ 4వ తేదీ శనివారం ఈ ఎన్నికల రంగంలోకి దిగారు. తెలంగాణకు చెందిన 10 మంది క్లస్టర్ ఇన్చార్జ్లు కర్ణాటకకు చెందిన మంత్రులే కావడం విశేషం. 48 మంది నియోజకవర్గ పరిశీలకుల్లో 34 మంది ఎమ్మెల్యేలు, 12 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. మిగిలిన వారిలో మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఉన్నారు. మే నెలలో కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ను తిరుగులేని విజయానికి దారితీసిన జట్టులో వీరందరూ భాగమైనందుకు వీరంతా కాంగ్రెస్ హైకమాండ్ దగ్గర మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు కర్ణాటకలో ఈ నాయకులకు ముఖ్యమైన పదవులు వరించాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 10 మంది క్లస్టర్ ఇన్చార్జులు కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు. కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దినేష్ గుండూరావు, ఐటీ, బీటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఎంసీ సుధాకర్, వైద్య విద్యాశాఖ మంత్రి శరణ్ ప్రకాష్ పాటిల్, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కేహెచ్ మునియప్ప నియమితులయ్యారు. రెవెన్యూ శాఖా మంత్రి కృష్ణబైరే గౌడ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, కన్నడ, సాంస్కృతిక సంక్షేమ శాఖా మంత్రి శివరాజ్ ఎస్ తంగడగి, గృహనిర్మాణ శాఖ మంత్రి బీజెడ్ జమీర్ అహ్మద్ ఖాన్ తెలంగాణలో మకాం వేశారు. కర్ణాటక అటవీ శాఖా మంత్రి ఈశ్వర్ ఖండ్రే, యువజన, క్రీడల శాఖా మంత్రి, బళ్లారి మాస్ లీడర్ బి. నాగేంద్రతో సహ 48 మంది క్షేత్ర పరిశీలకులు తెలంగాణలో ప్రత్యేక విభాగాలపై దృష్టిసారించి ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో 13 మంది షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), నాలుగురు షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ)కి, మిగిలిన 31 మంది నియోజకవర్గాలు సాధారణ వర్గానికి చెందిన నాయకులు ఉన్నారు. కర్ణాటక తరహాలోనే తెలంగాణలో కూడా కాంగ్రెస్ కోసం ఎన్నికల వ్యూహకర్త సునీల్ నేతృత్వంలోని బృందం పనిచేస్తోంది. తెలంగాణలో రాజకీయ పరిశీలకుడిని నియమించడం ఇదే తొలిసారి. ఇది ఎన్నికల ప్రక్రియలో తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థులను సులభతరం చేయడం, వారు విజయం సాధించడం టార్గెట్ గా పెట్టుకున్నారని కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒకరు అంటున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు పర్యవేక్షించడం, అవసరమైన సదుపాయాలు కల్పించి సమర్థవంతంగా ఉపయోగించుకుని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ నాయకుడు చెప్పారు. మొత్తం మీద కర్ణాటకలో తెలుగు మాట్లాడే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తెలంగాణకు వెళ్లి వాళ్లకు అప్పగించిన నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేసి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ దగ్గర మంచి మార్కులు తెచ్చుకోవాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారు

# 2024 సినిమాల సంవత్సరం

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 8 :**

పండుగల సమయంలో భారీ బడ్జెట్ సినిమాలు విడుదలవుతుంటాయి. పండగ సెలవల్లో పదుల సంఖ్యలో సినిమాలు థియేటర్స్ లో రిలీజ్ అవుతూ ఉంటాయి. 2024 సంక్రాంతికి భారీ పోటీ ఉండే అవకాశం కనిపిస్తుంది. ఈ సందర్భంగా ఆరు భారీ సినిమాలు విడుదలవుతున్నాయి. దీంతో ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పెద్ద పండుగ. ఈ సెలవులను సినీ నిర్మాతలు బాగా క్యాష్ చేసుకుంటుంటారు. వచ్చే ఏడాది జనవరిలో 'గుంటూరు కారం', 'ఈగల్' సహా ఆరు భారీ సినిమాలు విడుదల కానున్నాయి.సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా విడుదల తేదీ ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఈ చిత్రాన్ని జనవరి 12న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మహేష్ బాబు సరసన శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి పౌరాణిక కథల ఆధారంగా చాలా సినిమాలు వచ్చాయి. 'హనుమాన్' సినిమా కూడా అలాంటి తరహా చిత్రమే. హనుమాన్ స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కినట్లు తెలుస్తోంది. తేజ సజ్జ హీరోగా నటిస్తున్న ఈ సినిమా కూడా సంక్రాంతి పండుగ తేదీని ఫిక్స్ చేసుకున్నారు. ఈ సినిమా టీజర్ అందరినీ ఆకట్టుకుంది.విజయ్ దేవరకొండ రీసెంట్ గా 'ఖుషి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా మిక్స్డ్ టాక్ ను సొంతం చేసుకుంది. ఇప్పుడు 'ఫ్యామిలీ స్టార్' సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. జనవరి 13న సినిమా విడుదల కానుంది ఈ సినిమా. దగ్గుబాటి వెంకటేష్, ఆర్య, రుహాని శర్మ నటించిన 'సైంధవ' కూడా సంక్రాంతికే ఫిక్స్ అయ్యింది. అలాగే రవితేజ 'ఈగల్ ' కూడా సంక్రాంతికే విడుదల కానుంది. అక్కినేని నాగార్జున నటించిన 'నా సామి రంగ' టీమ్ కూడా సంక్రాంతికి రానుంది. సంక్రాంతికి మొత్తంగా ఆరు సినిమాలు విడుదల కానున్నాయి.



## బిఆర్ఎస్ ప్రచారానికి అపూర్వ స్పందన

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా అవిశ్రాంతంగా కష్టపడుతూ, బిఆర్ఎస్ సైన్యంతో భారీ ఎత్తున ప్రచారం చేస్తూ, సంక్షేమ పథకాలు అందిన వారి నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో మరింత ఉత్సాహంగా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు. ఈ నేపథ్యంలో బుధవారం చిలకనగర్ డివిజన్లోని అంబేద్కర్ నగర్ ఇంద్రానగర్ కళ్యాణ్ పూరి కాలనీ నుండి ఇంటింటికి తిరుగుతూ.. అందర్నీ కలుస్తూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, మేనిఫెస్టోను, 400లకే ఇస్తున్న గ్యాస్ ను వివరిస్తూ జోరుగా ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రామానుజన్, పల్లె వేణు గౌడ్, ఫారుక్, ఓబేద్, సురేష్, ఫోటో బాలు తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి నామినేషన్

**జయభేరి, మేడ్చల్ :**


మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీసర ఆర్డీవో ఆఫీసులో నామినేషన్ వేయడం జరిగింది. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ రెండవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాలు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. ప్రజలు కూడా ఈసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు అని అన్నారు నామినేషన్ కార్యక్రమంలో చామకూర భద్రారెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, అధ్యక్షుడు మందసంజీవరెడ్డి, మీసాల కృష్ణ, గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, నరసింహా రెడ్డి, మైసగల్ల మల్లేష్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సుప్రీంకు ఓట్ల తొలగింపు రచ్చ

**జయభేరి, విజయవాడ, నవంబర్ 8 :**

ఏపీలో నకిలీ ఓట్ల నమోదు, అసలు ఓట్ల తొలగింపుపై కొంతకాలంగా రచ్చ జరుగుతూనే ఉంది. అధికార వైసీపీ ఎన్నికల ప్రయోజనాల కోసం ఇలా చేస్తోందని విపక్షాలు ఆరోపిస్తుండగా.. గతంలో టీడీపీ చేసింది కూడా ఇదే కదా అని అధికార పార్టీ చెబుతోంది. ఈ ఆరోపణలు ప్రత్యారోపణల మధ్య సిటిజెన్స్ ఫర్ డెమోక్రసీ అనే స్వచ్ఛంద సంస్థ ఈ నకిలీ ఓట్ల నమోదు, ఇతర అక్రమాలపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం ఓటర్ల జాబితా తయారీలో వాలంటీర్లు, సచివాలయ కార్యదర్శుల సాయంతో జోక్యం చేసుకుంటోందని ఆరోపిస్తూ సిటిజెన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ దాఖలు చేసిన ఈ పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. సిటిజెన్స్ ఫర్ డెమోక్రసీ వర్సెస్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కేసుగా సుప్రీంకోర్టులో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం ముందుకు ఈ కేసు వచ్చింది. అయితే ఈ కేసు విచారణ నుంచి న్యాయమూర్తుల్లో ఒకరైన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అర్ధాంతరంగా తప్పుకున్నారు. గతంలో ఏపీ హైకోర్టులో అమరావతి సహా పలు కేసుల విచారణలో జడ్జిగా ఉన్న మాజీ ఛీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఇప్పుడు ఏపీలో నకిలీ ఓట్ల కేసు విచారణ నుంచి తప్పుకున్నారు. దీంతో గతంలో ఏపీ హైకోర్టు సీజేగా పనిచేసిన కారణంగా ఆయన తప్పుకున్నారా లేక మరో కారణమా అన్నది తెలియరాలేదు. కానీ కీలకమైన నకిలీ ఓట్ల కేసు విచారణ నుంచి ఓ న్యాయమూర్తి తప్పుకోవడం మాత్రం సుప్రీంకోర్టులో చర్చనీయాంశంగా మారింది.మరోవైపు ఏపీ నకిలీ ఓట్ల కేసు విచారణ నుంచి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా తప్పుకోవడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ దీనిపై స్పందించారు. ఈ కేసును మరో బెంచ్ కు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ ద్విసభ్య ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ బీఆర్ గవాయ్ దీనిపై ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మరో జడ్జిని కలుపుకుని ద్విసభ్య ధర్మాసనం ముందు ఈ కేసు త్వరలో విచారణకు రానుంది.

ప్రభాత జయభేరి
సినిమా



## అందరూ చెప్పులు వదిలి మళ్లీ వేసుకున్నారు

ఎవరి మాటలైతే జనాలు ఎక్కువగా వినడానికి ఇష్టపడతారో అలాంటి వాళ్ల మాటలే వైరల్ అవుతూవుంటాయ్. ఉదాహరణకు బిగ్ అమితాబ్‌బచ్చన్. ఆయన ఏ విషయం గురించైనా, ఎవరి గురించైనా నిర్మొహమాటంగా మాట్లాడతారు. ఆయన ఏ సందర్భంలో మాట్లాడినా అది దేశం మొత్తం వింటుంది. అది ఆయన మాటకుండే కెపాసిటీ. ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించే 'కౌన్‌బనేగా కరోడ్‌పతి' కార్యక్రమం 15వ సీజన్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్‌కి సంబంధించిన ప్రశ్నను అడిగారు బిగ్‌బీ. ఈ సందర్భంగా 'పుష్ప' సినిమా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 'పుష్ప' అద్భుతమైన సినిమా. అందులో 'శ్రీవల్లీ' సాంగ్ నిజంగా చరిత్రే సృష్టించింది. చెప్పు వదిలేయడం కూడా వైరల్ అవ్వడం నా జీవితంలో తొలిసారి చూశా. ఆ పాటలో అల్లు అర్జున్ క్యాజువల్‌గా చెప్పు వదిలేసి తొడుక్కుంటారు. ఆయన్ను చూసి అందరూ కూడా అదే స్టెప్ వేశారు. అందరూ చెప్పు వదిలేసి మళ్లీ వేసుకున్నారు..' అంటూ నవ్వుతూ గుర్తు చేసుకున్నారు బిగ్‌బీ. ఓ విధంగా బన్నీకి ఇది గొప్ప ప్రశంసే అని చెప్పాలి.



## గేట్లు లేపేసిన పూరీ భామ..

ఒకప్పుడు హీరోయిన్లు ఫాలోయింగ్ను పెంచుకోవాలంటే వరుసగా సినిమాల్లో నటించాల్సి ఉండేది. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా అందుబాటులోకి రావడంతో ఎంతో మంది భామలు సినిమాలు చేయకున్నా హైలైట్ అవుతూనే ఉన్నారు. అందులో కన్నడ పిల్ల నభా నటేష్ ఒకరు. చాలా తక్కువ సినిమాల్లోనే నటించినా ఈ బ్యూటీ క్రేజ్ పెరుగుతూనే ఉందంటే దానికి కారణం ఆమె సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేయడమే. ఇందులో భాగంగానే తాజాగా నభా నటేష్ కొన్ని బోల్డు ఫొటోలను షేర్ చేసింది. ఇంకెందుకు ఆలస్యం? కర్నాటకకు చెందిన నభా నటేష్ మోడలింగ్ రంగంలో తనదైన అందచందాలతో హైలైట్ అయింది. దీంతో ఎంతో మంది ఫిల్మ్ మేకర్ల దృష్టిని ఆకర్షించింది. ఇలా 'వజ్రకాయ' అనే చిత్రంతో హీరోయిన్గా కెరీర్ను ప్రారంభించింది. ఈ క్రమంలోనే 'నన్ను దోచుకుందువటే' మూవీతో నభా తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి చిత్రంతోనే తెలుగు ప్రేక్షకుల చూపును తనవైపు లాగేసుకున్న నభా నటేష్కు ఆ తర్వాత ఇక్కడ ఎన్నో అవకాశాలు వచ్చాయి. 'అదిగో' అనే చిత్రంలో నటించింది. అనంతరం నభా నటేష్ 'ఇస్మార్ట్ శంకర్' మూవీలోనూ చేసింది. ఈ క్రేజీ సినిమా ఆమె కెరీర్లో బిగ్గెస్ట్ హిట్గా నిలవడంతో పాటు ఆమెకు మరింత క్రేజ్ను తెచ్చిపెట్టిందనే చెప్పుకోవాలి. అప్పటి నుంచి మూవీల్లేవు: 'ఇస్మార్ట్ శంకర్' తర్వాత కూడా నభా నటేష్కు తెలుగులో ఆఫర్లు భారీగా వచ్చాయి. ఈ క్రమంలోనే వరుసగా 'డిస్కో రాజా', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్', 'మాస్ట్రో' వంటి చిత్రాల్లో నటించింది. వీటి ద్వారా సత్ఫలితాలనే సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత ఎందుకనో సిని కెరీర్కు బ్రేక్ ఇచ్చేసింది. చాలా తక్కువ సమయంలో.. కొన్ని సినిమాలు మాత్రమే చేసినప్పటికీ నభా నటేష్ ఎనలేని క్రేజ్ను సొంతం చేసుకుంది. అప్పుడు వరుసగా సినిమాలు చేసింది. కానీ, ఇప్పుడు కెరీర్ను కంటిన్యూ చేయట్లేదు. నభా నటేష్ సోషల్ మీడియాలో మాత్రం యమ యాక్టివ్గా ఉంటోంది. ఇందులో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ విషయాలను ఫ్యాన్స్తో షేర్ చేస్తోంది. సోషల్ మీడియాలో యమా యాక్టివ్గా ఉండే నభా నటేష్.. తరచూ అందాలను ఆరబోస్తూనే ఉంటోంది. ఇందులో భాగంగానే తరచూ తన హాట్ హాట్ ఫొటోలు, వీడియోలు వదులుతూ కుర్రాళ్లను ఉర్రూతలూగిస్తోంది. అంతేకాదు, ఎక్కువగా తన లేలేత అందాలను చూపించే పిక్స్ను వదులుతోంది. దీంతో నభా నటేష్ షేర్ చేసే ఫొటోలు, వీడియోలకు భారీ రెస్పాన్సే లభిస్తోంది.



## హద్దు దాటిన షారూక్ కూతురు..

సాధారణంగా సినీ రంగంలోని ఏ స్టార్ పిల్లలైనా చిన్న వయసు నుంచే యమ హైలైట్ అవుతూ ఉంటారు. అందులో బాలీవుడ్కు చెందిన వాళ్లు అయితే మరింత ఎక్కువగా ఫేమస్ అవుతున్నారు. అలాంటి వారిలో బాలీవుడ్ బాద్షా షారూక్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ ఒకరు. ఇప్పటి వరకూ ఒక్క సినిమాలో నటించకున్నా ఈ పిల్ల యమ పాపులర్ అయింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో క్రేజ్ను పెంచుకుంటూ వెళ్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా సుహానా ఖాన్ కొన్ని బోల్డు ఫొటోలను షేర్ చేసింది. బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ కూతురిగా చిన్న వయసులోనే సుహానా ఖాన్ ప్రపంచ వ్యాప్తంగా పాపులర్ అయింది. అలాగే, తరచూ తండ్రితో కలిసి కార్యక్రమాలకు హాజరవుతూ.. క్రికెట్ మ్యాచ్లో సందడి చేస్తూ.. పార్టీలు, పబ్లలో గడుపుతూ.. గ్లామర్ ట్రీట్ ఇస్తూ ఇలా ఎన్నో రకాలుగా ఈ అమ్మడు వార్తల్లో నిలిచింది. దీంతో టీనేజ్లో సుహానా సెన్సేషన్గా మారిపోయింది. బాలీవుడ్లోకి సుహానా ఖాన్ హీరోయిన్గా ఎంట్రీ ఇవ్వబోతుందని చాలా ఏళ్లుగా టాక్ నడుస్తోంది. కానీ, ఇది మాత్రం ఎప్పటికప్పుడు లేట్ అవుతూనే ఉంటోంది. అయితే, ఇప్పుడీ బ్యూటీ 'The Archies' అనే సినిమాతో తెరంగేట్రం చేయబోతుంది. జోయా అక్తర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీలో అమితాబ్ మనవడు అగస్త్య నందా హీరోగా, శ్రీదేవి చిన్న కూతురు ఖుషీ కీ రోల్ చేస్తోంది.

## ధనుష్, ప్రియాంకా మోహన్.. వర్కింగ్ స్టిల్స్ వైరల్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ టైటిల్ రోల్ పోషిస్తున్న ప్రాజెక్ట్ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మథేశ్వరన్ డైరెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని 2024 సంక్రాంతి/పొంగళ్ కానుకగా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ నయా లుక్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే విడుదలైన ధనుష్, ప్రియాంకా మోహన్ ఫస్ట్ లుక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా కెప్టెన్ మిల్లర్ వర్కింగ్ స్టిల్‌స్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. సెట్‌స్‌లో సందీప్ కిషన్, ధనుష్, ప్రియాంకా అరుళ్ మోహన్‌కు సంబంధించిన స్టిల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కెప్టెన్ మిల్లర్‌లో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్, టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్‌ఆర్‌ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కెప్టెన్ మిల్లర్ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌లో వస్తోంది. కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కెప్టెన్ మిల్లర్ ఆడియో రైట్‌స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ దక్కించుకున్నట్టు ఇప్పటికే అప్‌డేట్ వచ్చిందని తెలిసిందే.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com